
సాక్షి గుంటూరు

గురువారం । 14 । మార్చి । 2024



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం బుధవారం 514.00 అడుగుల వద్ద ఉంది. ఎస్‌ఎల్‌బీసీకి 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది.



1,41,742 బస్తాల విక్రయం

కొరిటెపాడు(గుంటూరు): మార్కెట్ యార్డుకు బుధవారం 1,20,628 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ-నామ్ విధానం ద్వారా 1,41,742 బస్తాలు అమ్మకాలు జరిగాయి.



వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం

పెనమలూరు: నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని బుధవారం గంగూరులో ఎంపీ అయోధ్య రామిరెడ్డి, మంత్రి జోగి రమేష్ ప్రారంభించారు.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (గురు)	సహరి (శుక్ర)
గుంటూరు	6.23	5.00
చిలకలూరిపేట	6.26	5.00
బాపట్ల	6.23	5.00

న్యూస్‌రీల్

పోలింగ్ బూత్‌ల పరిశీలన



తాడేపల్లి రూరల్ : మండలంలో బుధవారం జాయింట్ కలెక్టర్ రాజకుమారి విస్తృతంగా పర్యటించారు. పెనుమాక, ఉండవల్లి, కుంచనపల్లి, ప్రాతూరు ప్రాంతాల్లో పలు పోలింగ్ బూత్‌లను పరిశీలించి మౌలిక సదుపాయాలు ఏ విధంగా ఉన్నాయనే విషయాన్ని ఆరా తీశారు. పోలింగ్ బూత్‌లలో తప్పని సరిగా ర్యాంప్‌లు ఏర్పాటు చేయాలని, విద్యుత్, మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని తాడేపల్లి డెప్యూటీ తహసీల్దార్ సతీష్‌ను ఆదేశించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని చెప్పారు.

కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ప్రవేశాలు

నరసరావుపేట ఈస్ట్: పెదచెరువులోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో 2024–25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ ఎం.ప్రమీలారాణి బుధవారం తెలిపారు. విద్యాలయంలో 6వ తరగతి, ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్‌లో ప్రవేశం కోసం ఈనెల 12వ తేదీ నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. ముస్లిం మైనార్టీలు, అనాథలు, బడిబయట, బడి మధ్యలో మానివేసిన బాలికలు, ఎస్సీ, ఎస్టీ బీసీ, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న బాలికలు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలిపారు.

అమరేశ్వరుడుకి ఏకాంత సేవ



అమరావతి: బాలచాముండికా సమేత అమరేశ్వరుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం మూడురోజుల పాటు నిర్వహించే స్వామి వారి సేవల్లో భాగంగా బుధవారం రాత్రి శాస్త్రోక్తంగా ఏకాంతసేవ నిర్వహించారు. ఆలయ స్థానాచార్యుడు కౌశిక చంద్రశేఖర శర్మ నేతృత్వంలో ఉత్సవ మూర్తులను ఆలయంలో ద్వాదశ ప్రదక్షిణలను నిర్వహించిన అనంతరం కుంభహారతి, నక్షత్ర హారతి, పంచహారతుల సేవ నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించిన ఊయలలో పవళింపజేసి, ఏకాంత సేవ పూర్తిజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వేమూరి గోపీనాథశర్మ, సిబ్బంది, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

వినుకొండలో రోశయ్య విగ్రహావిష్కరణ



వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో దివంగత మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి వెంకటరోశయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు, వాసవీక్లబ్, వనితా క్లబ్, పలు వ్యాపార అసోసియేషన్ నాయకుల మధ్య రోశయ్య కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఆర్థికమంత్రిగా, తమిళనాడు గవర్నర్‌గా ఆంధ్రప్రదేశ్‌కు ఎనలేని సేవలు అందించిన రోశయ్యను మరువలేమని అన్నారు. పరిపాలన దక్షత కలిగిన రోశయ్య విగ్రహం వినుకొండలో ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, వనితా క్లబ్, వాసవీక్లబ్ సభ్యులు, దాల్‌మిల్లర్స్, కిరాణా మర్చంట్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అగ్రవర్ణ పేదలకు ఆర్థిక ధిలాసా

- నేడు వైఎస్సార్ ఈబీసీ నేస్తం మూడో విడత నగదు జమ
- ఒక్కొక్కరి ఖాతాలో రూ.15 వేలు జమ చేయనున్న ప్రభుత్వం
- గుంటూరు జిల్లాలో 21,687మంది మహిళలకు రూ. 32.53 కోట్లు లబ్ధి
- ఇప్పటికే రెండు విడతల్లో మొత్తం 46,031 మందికి రూ.69.05 కోట్లు జమ



నెహ్రూనగర్: గతంలో ఏ ప్రభుత్వమూ అగ్రవర్ణ పేదల సంక్షేమం, అభివృద్ధి గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. సంక్షేమ ఫలాలు కొన్ని వర్గాలకే పరిమితం చేశారు. దీంతో అగ్ర వర్ణాలలో పుట్టినప్పటికీ పేదరికంతో బాధపడేవారు బయటకు చెప్పుకోలేక అనేక ఇబ్బందులు పడ్డారు. తన సుదీర్ఘ పాదయాత్రలో భాగంగా అన్ని వర్గాల కష్టాల్ని విని, చూసి ఇప్పటివరకు లేని ఎన్నో సంక్షేమ పథకాల్ని రూపొందించారు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం వివిధ పథకాల్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి, ఇతర రాష్ట్రాలకు సైతం ఆదర్శంగా నిలిచే పలు సంక్షేమ పథకాలు రూపొందించారు. సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి ఇంటి తలుపు తట్టీ మరి పథకాల్ని పార్టీలకతీతంగా అందిస్తున్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల పేద మహిళలకు సైతం వైఎస్సార్ ఈబీసీ నేస్తం పేరిట వారికి ఆర్థిక భరోసా కల్పిస్తోంది. అందులో భాగంగా 45 – 60 ఏళ్లలోపు మహిళలకు 'ఈబీసీ నేస్తం' పథకం ద్వారా ఏడాదికి రూ.15వేల చొప్పున వరుసగా మూడేళ్లపాటు ఒక్కొక్కరికీ రూ.45 వేలు అందనుంది. ఇప్పటికే రెండు విడతల్లో రూ.30వేల నగదును ప్రభుత్వం జమ చేసింది. నంద్యాల జిల్లా బనగానపల్లిలో గురువారం జరగనున్న రాష్ట్రస్థాయి ప్రారంభోత్సవంలో సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొని నగదు జమను బటన్ నొక్కి ప్రారంభిస్తారు. గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు ప్రజాప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు, ఎంపిక చేసిన లబ్ధిదారులు పాల్గొననున్నారు.

అగ్రవర్ణ పేదలకు ఆపన్నహస్తం

రెడ్డి, కమ్మ, ఆర్య వైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమతో పాటూ మిగిలిన ఓసీ సామాజికవర్గానికి చెందిన మహిళలకు ఈబీసీ నేస్తం వర్తిస్తుంది. అగ్రవర్ణాలలోని కాపు సామాజిక వర్గానికి కాపునేస్తం ద్వారా మహిళలకు సహాయపడుతున్న సంగతి తెలిసిందే.

ఈబీసీ నేస్తం ద్వారా గుంటూరు జిల్లాలో మూడో విడతకు 21,687 మంది అర్హత సాధించారు. మహిళల ఖాతాల్లో నేడు రూ.32,53,05,000 కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో జమకానున్నాయి. ఆర్థిక సహాయం పొందే లబ్ధిదారుల వివరాలు గ్రామ, వార్డు సచివాలయాల్లో జాబితాలను ప్రదర్శించారు. లబ్ధిదారుల దగ్గరకు వెళ్లి ఆర్థిక సాయంపై అవగాహన కల్పించారు. నగదును ఖర్చు చేసుకోవడానికి ఎటువంటి ఆంక్షలు లేవు. ఇప్పటికే రెండు విడతలో గుంటూరు జిల్లాలో 46,031 మందికి గాను రూ.69.05 కోట్లు జమ చేశారు.

గుంటూరు జిల్లాలో ఈబీసీ నేస్తం అమలు తీరు

విడత	లబ్ధిదారుల సంఖ్య	నగదు జమ రూ.కోట్లలో
తొలి రెండు విడతల్లో	46,031	69.05
మూడో విడత (నేడు)	21,687	32.53

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక



వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకానికి అర్హుల ఎంపికలో ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పార్టీలకు అతీతంగా, పారదర్శకంగా లబ్ధిదారుల్ని ఎంపిక చేశాం. సంక్షేమ ఫలాల్ని అందించడంలో ఎటువంటి వివక్షలకు తావు ఇవ్వడం లేదు. ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల మహిళలకు ప్రభుత్వం ఏడాదికి రూ.15వేలు చొప్పున మూడేళ్ల పాటు అందించనుంది. అన్ని వర్గాల పేదల్ని ఆదుకుంటోంది.

– డి దుర్గాబాయి, బీసీ కార్పొరేషన్ ఈడీ, గుంటూరు జిల్లా

కష్టాలను అర్థం చేసుకున్న ప్రభుత్వం



గతంలో ఏ ప్రభుత్వం కూడా అగ్రవర్ణ పేదల కష్టాల గురించి ఆలోచించలేదు. ప్రతి వర్గంలో పేద, ధనిక ఉంటారని గుర్తించి, వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్న గొప్ప మనిషి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి. ఆయనకు అన్ని వర్గాల పేదలకు అండగా నిలుస్తారు. మా సంక్షేమ కోసం పోరాడుతున్న ముఖ్యమంత్రికి మేము అండగా నిలుస్తాం.

– బత్తుల అన్నపూర్ణ, కొరిటెపాడు, గుంటూరు



రోశయ్య విగ్రహావిష్కరణ అనంతరం నివాళులర్పిస్తున్న మంత్రి విడదల రజిని, ఎమ్మెల్యేలు మద్దాళి గిరిధర్, కిలారి రోశయ్య

రోశయ్య జీవితం ఆదర్శనీయం

- పలువురు నేతల నివాళి
- హిందూ కాలేజీ వద్ద విగ్రహావిష్కరణ



మాట్లాడుతున్న చీఫ్ విప్ ఉమ్మారెడ్డి



విగ్రహానికి పూలమాలలు వేస్తున్నవిప్ అప్పిరెడ్డి, కొణిజేటి రోశయ్య కుమారుడు వెంకటశివ

పట్నంబజారు: గుంటూరు నగరంలోని హిందూ కాలేజీ వద్ద బుధవారం స్వర్గీయ కొణిజేటి రోశయ్య విగ్రహావిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, శాసన మండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగిన గొప్ప వ్యక్తి, మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య అని చెప్పారు.రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాజకీయ అనుభవం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. శాసనమండలి విప్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ రాజకీయజీవితంలో ఎలాంటి మచ్చలేని వ్యక్తి రోశయ్య అని అభివర్ణించారు. పొన్నూరు ఎమ్మెల్యే, పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త కిలారి రోశయ్య మాట్లాడుతూ రోశయ్య మన జిల్లా వాసి కావడం మన అదృష్టమన్నారు. తూర్పు ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ విలువతో కూడిన రాజకీయం చేసిన గొప్ప వ్యక్తి రోశయ్య అని పేర్కొన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి రోశయ్య అని కీర్తించారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిదర్ మాట్లాడుతూ ప్రజాజీవితంలో తనదైన శైలిలో ముందుకు సాగుతూ ప్రతి ఒక్కరికీ మేలు చేసిన గొప్ప వ్యక్తి రోశయ్య అన్నారు. పార్టీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా మాట్లాడుతూ నేటి నాయకులకు ఎంతో ఆదర్శ ప్రాయం రోశయ్య అని పేర్కొన్నారు. కార్యక్రమంలో క్రేన్ సంస్థల అధినేత గ్రంధి కాంతారావు, బొమ్మిడాల కృష్ణమూర్తి, జీడీసీసీ బ్యాంకు చైర్మన్ లాలుపురం రాము, డెప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు, పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య పాల్గొన్నారు.

పచ్చమూకల వికృత చేష్టలపై ఆగ్రహం



వైఎస్సార్ సీపీ నేతల కొవ్వొత్తుల ర్యాలీ

పట్నంబజారు: ప్రభుత్వం మంచి చేసిందని చెప్పినందుకే తెనాలికి చెందిన గీతాంజలిపై పచ్చమూకలు పనికట్టుకుని దాడి చేశాయని వైఎస్సార్ సీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. గీతాంజలి మరణానికి కారణమైన టీడీపీ, జనసేన సోషల్ మీడియా నేతలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్‌నూరిఫాతిమా ఆధ్వర్యంలో బుధవారం గీతాంజలి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. హిందూ కళాశాల కూడలిలో జరిగిన ఈ ప్రదర్శనకు శాసన మండలి విప్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి, పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య, పార్టీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్య వరప్రసాద్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, డెప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబుతోపాటు, పార్టీ నేతలు, మహిళ నేతలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. సంఘీభావంగా కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి, హిందూ కళాశాల కూడలిలోని మహాత్మగాంధీ విగ్రహం ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ గీతాంజలి మృతిలో నేర స్వభావంతో వ్యవహరించిన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పొన్నూరు ఎమ్మెల్యే, పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త కిలారి రోశయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని చెప్పడమే గీతాంజలి చేసిన తప్పా ? అని ప్రశ్నించారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ అసభ్యకర పదజాలంతో గీతాంజలిని మనోవేదనకు గురిచేశారని మండిపడ్డారు.తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరిఫాతిమా మాట్లాడుతూ మానవ మృగాల్లా టీడీపీ, జనసేన సోషల్ మీడియా సభ్యులు వ్యవహరించడం వల్లే నిండు ప్రాణం బలైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెపై అసభ్యపదజాలంతో దూషణలకు దిగిన ప్రతి ఒక్కరిపైన రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని చెప్పారు. వైఎస్సార్ సీపీ నేతలు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, పలు అనుబంధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

ఓటింగ్‌పై ప్రజల్లో అవగాహన

జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి

గుంటూరు వెస్ట్: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని ఏడు అసెంబ్లీ, ఒక పార్లమెంట్ నియోజవర్గాల్లో ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి తెలిపారు. స్థానిక ఆర్డీవో కార్యాలయ ఆవరణలోని ఈవీఎం గోడౌన్లను బుధవారం కలెక్టర్, జీఎంసీ కమిషనర్ కీర్తి చేకూరి, డీఆర్వో పెద్ది రోజా, ఆర్డీవో పి.శ్రీకర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ ఒక్కో నియోజకవర్గానికి 18 కంట్రోల్ యూనిట్లు, ఈవీఎంలు, వీవీప్యాట్స్ పంపిస్తున్నామని తెలిపారు. ఇవి ఆయా నియోజకవర్గాలకు చెందిన ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల ఆధీనంలో ఉంటాయని తెలిపారు. పరికరాల్ని ప్రజలకు అవగాహణ కోసం మాత్రమే ఉపయోగిస్తామని, అనంతరం ప్రోటోకాల్ ప్రకారం భద్రపరుస్తారని చెప్పారు. రాజకీయ పార్టీల ప్రతినిధులంతా కార్యక్రమానికి సహకరించాలని కోరారు. సమావేశంలో జీఎంసీ అదనపు కమిషనర్ రాజ్యలక్ష్మి, నోడల్ అధికారి వేణుగోపాల్, తహసీల్దార్ కె.రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

కూతురు కాపురంలో కలతలు

- ఆమెతో సహా తలిదండ్రుల ఆత్మహత్యాయత్నం
- తల్లి మృతి





చికిత్స పొందుతున్న శివశంకరరావు, హారిక

తెనాలి రూరల్: ఒక్కగానొక్క కుమార్తె వివాహాన్ని అంగరంగ వైభవంగా చేశారు. అప్పులు చేసి మరీ పెళ్లికొడుకు తరపువారు అడిగిన మేరకు లాంఛనాలు ఇచ్చారు. అయినా కొద్ది రోజులకే కుమార్తె కాపురంలో కలతలు మొదలయ్యాయి. దీనికి తోడు చేసిన అప్పుల భారం పెరిగిపోతోంది. ఏడాదిగా కుమార్తె పుట్టింటికే పరిమితమవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన తలిదండ్రులు, కుమార్తె సహా ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ముగ్గురూ గుళికలు తిని ఆత్మహత్యాయత్నం చేయగా, తల్లి మృతి చెందింది. తండ్రి, కుమార్తె చికిత్స పొందుతున్నారు. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గుంటూరు జిల్లా తెనాలి నాజరుపేటకు చెందిన చిరు వ్యాపారి విష్ణుమొలకల శివశంకరరావు భార్య నాగమణి, కుమార్తె హారికతో సహా విషపు గుళికలు తిని మంగళవారం రాత్రి ఆత్మహత్యా ప్రయత్నం చేశారు. గమనించిన బంధువుల తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా నాగమణి మృతి చెందింది. శివశంకరరావు, అతని కుమార్తె హారిక ప్రాణాలతో బయటపడి తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. పాల వ్యాపారం చేసుకుని జీవించే శివశంకరరావు కొంత కాలంగా అది సక్రమంగా సాగక పోవడంతో త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలో టీ స్టాల్ పెట్టుకొని కుటుంబాన్ని పోషిస్తున్నాడు. వీరి కుమార్తె హారికకు తెనాలి బీసీ కాలనీకి చెందిన చంటి సత్యనారాయణ, చంటి సుభాషిణిల కుమారుడు సాయి గణేష్‌తో మూడేళ్ల కిందట వివాహం చేశారు. మంచి సంబంధం అని భావించి తాహతుకు మించి అప్పులు చేసి అధిక కట్నం ఇచ్చి మరీ వివాహాన్ని వైభవంగా జరిపించారు. కొంత కాలం కుమార్తె కాపురం సక్రమంగానే ఉండగా ఆ తర్వాత ఆమెపై అత్తమామలు, భర్త వేధింపులు అధికమయ్యాయి. అదనపు కట్నం కోసం ముగ్గురు కలిసి వేధించడంతో పాటు ఏడాది కిందట ఆమెను పుట్టింటికి పంపించి వేశారు. దీనిపై రెండు కుటుంబాల మధ్య పలుమార్లు ఘర్షణలు జరగ్గా, పరస్పరం కేసులు కూడా పెట్టుకున్నారు. అయితే, పెళ్లైన కూతురు ఏడాదిగా తమ దగ్గరే ఉండటం, అల్లుడు, అత్తమామల వేధింపులు అధికమవ్వడం, అప్పుల బాధలు పెరిగిపోవడంతో మనస్తానికి గురై మంగళవారం అర్ధరాత్రి తమ ఇంట్లో ముగ్గురు కలిసి విషపు గుళికలు మింగి ఆత్మహత్యా ప్రయత్నం చేశారు. ఘటనలో నాగమణి మృతి చెందగా శివ శంకరరావు, కుమార్తె హారికను బంధువులు ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారు ప్రాణాపాయం నుంచి బయటపడి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. శివశంకరావు మాట్లాడుతూ తన కుమార్తె వివాహమైన తర్వాత అధిక కట్నం తెమ్మంటూ అల్లుడు అత్తమామలు వేధింపులకు గురి చేస్తున్నారని, రెండు సార్లు అబార్షన్‌లు కూడా చేయించారని ఆరోపించారు. ఇంట్లో జరిగే శుభ, అశుభ కార్యక్రమాలకు సైతం కుమార్తెను పంపించకుండా మానసికంగా చిత్రహింసలకు గురి చేస్తున్నారని వాపోయాడు. తనకు తన కుమార్తె వివాహానికి చేసిన బాకీలు తాలూకా వేధింపులు కూడా పెరిగాయని.. మధ్యవర్తులు ఇష్టానుసారం ప్రవర్తిస్తున్నారని, ఈ పరిణామాలతో తీవ్ర మనస్తాపానికి గురై కుటుంబ సమేతంగా ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించామన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ సీఐ దశరథరామారావు తెలిపారు.

అక్రమాలలో దిట్ట 'ధూళిపాళ్ల'

- పాతికేళ్ల టీడీపీ పాలనలో అభివృద్ధి శూన్యం
- ప్రజాదరణ కోల్పోయి గత ఎన్నికల్లో ఓటమిపాలు
- మళ్లీ అదేబాటలో పయనం
- ఓట్ల కోసం దుష్ప్రచారాలు
- పుట్టిన గడ్డకు సేవ చేయడమే లక్ష్యం
- సీఎం జగనన్న సంక్షేమాన్ని ప్రజలకందిస్తా..
- పొన్నూరు వైఎస్సార్ సీపీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

పొన్నూరు: ఎమ్మెల్యేగా పాతికేళ్లు పని చేసిన ధూళిపాళ్ల నరేంద్ర పొన్నూరు ప్రజలకు చేసిన అభివృద్ధి శూన్యమని, అక్రమాలలో మాత్రం ఎనలేని ఖ్యాతి గడించాడని వైఎస్సార్ సీపీ పొన్నూరు నియోజకవర్గం సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ధ్వజమెత్తారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సమన్వయకర్త మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రజాదరణ కోల్పోయిన ధూళిపాళ్ల ఎన్నికలలో ఓట్ల కోసం దొంగే దొంగ దొంగ అన్నట్లుగా దుష్ప్రచారాలతో ప్రజల్లోకి వెళుతున్నాడని మండిపడ్డారు. అక్రమాలలో ఆరితేరిన నరేంద్ర పాడి రైతులకు చెందిన సంగం డెయిరీని కబ్జా చేశాడని మండిపడ్డారు. ట్రస్టు పేరిట డెయిరీ ఆస్తుల్ని కాజేస్తూ, ప్రజాసేవను పక్కనబెట్టి కుటుంబ సంక్షేమం కోసం మాత్రమే కార్పొరేట్ హాస్పిటల్ ఏర్పాటు చేసుకున్నావని నరేంద్ర అక్రమాలపై ధ్వజమెత్తారు. టీడీపీ హయాంలో వడ్లమూడిలో వందల ఎకరాలలో ఏ సంవత్సరం ఎంతెంత అక్రమంగా మైనింగ్ చేశారో శాటిలైట్ సర్వే చేయిస్తానని వాటికి అయ్యే ఖర్చు తానే భరిస్తానని, అందుకు సిద్ధమైతే గురువారం సాయంత్రంలోపు రాతపూర్వకంగా చెప్పాలని మురళీకృష్ణ సవాల్ చేశారు. పొన్నూరులో దేవాలయం భూముల్ని ఆక్రమించి ధూళిపాళ్ల వీరయ్య పేరిట కాలనీని ఏర్పాటు చేసిన విషయాన్ని ప్రజలు మరువలేదన్నారు. పాడి రైతుల ధనాన్ని వెచ్చించి చింతలపూడిలో స్థలాన్ని కొని రూ. 23 కోట్ల ఎంపీ నిధులతో కల్యాణ మండపం నిర్మించి, దానికి ఆయన తల్లిని చైర్మన్‌గా పెట్టి అద్దెలు వసూలు చేసిన విషయం ప్రజలకు తెలుసన్నారు. గుంటూరు రైల్వే డబ్లింగ్ పనులు జరిగిన సమయంలో అక్రమంగా గ్రావెల్ తరలించి కోట్లాది రూపాయలు అక్రమార్జనకు పాల్పడలేదా ? అని ప్రశ్నించారు. సుద్దపల్లిలో 25 ఎకరాలను చేపల చెరువుగా మార్చాలని ప్రయత్నించగా రైతులు అడ్డుతగలడంతో వారిపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి వేధించ లేదా ? అని దుయ్యబట్టారు.పెదకాకానిలో 282 సర్వే నంబరులో 3.8 ఎకరాల్ని కట్టా పుల్లయ్య చౌదరి పేరుతో జీపీ తీసుకుని కట్టా సాంబశివరావు పేరుతో అక్రమ రిజిస్ట్రేషన్ చేయించిన విషయాన్ని నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. 1994లో నరేంద్ర తన తండ్రి వీరయ్య చౌదరి ట్రస్టు పేరుతో రైతులకు చెందిన భూమిని తన వారి పేరిట రిజిస్ట్రేషన్ చేయించినటువంటి అనేక అక్రమాలు రుజువు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని మురళీకృష్ణ అన్నారు. ధూళిపాళ్ల నరేంద్ర తన సవాల్‌ను స్వీకరించాలని తేల్చి చెప్పారు. సత్తెనపల్లిలో భూకబ్జా చేశానని టీడీపీ నేత ధూళిపాళ్ల చేసిన ఆరోపణను రుజువు చేయాలని అంబటి మురళీకృష్ణ సవాల్ విసిరారు. భూకబ్జా చేసిన అంగుళం భూమి చూపిస్తే మొత్తం నరేంద్ర చెప్పిన వారి పేరిట తానే రిజిస్ట్రేషన్ ఖర్చులు భరించి రాసిచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. సీఎం జగన్ సాగిస్తున్న సంక్షేమ పాలనను ఆదర్శంగా తీసుకుని పుట్టిన గడ్డకు సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని మురళీకృష్ణ స్పష్టం చేశారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు, ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యుడు కర్లపూడి రమేష్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బొనిగెల వేణుప్రసాద్ పార్టీ మండలాధ్యక్షుడు రుద్రపాటి ఆదిశేషులు, నాయకులు షేక్ నాజర్, కోటా శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీలో పలువురికి పదవులు

పట్నంబజారు: వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, [illegible] నియమించారు. ఈమేరకు బుధవారం కేంద్ర పార్టీ కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. వైఎస్సార్‌సీపీ మహిళ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జి.జయశీల, సహాయ కార్యదర్శిగా సానికొమ్ము జ్యోతిలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మౌలాలి

పట్నంబజారు: వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పల్నాడు జిల్లాకు చెందిన షేక్ మౌలాలిని పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. ఈమేరకు బుధవారం కేంద్ర పార్టీ కార్యాలయం [illegible] వెల్లువడ్డాయి.

వైఎస్సార్‌సీపీ మహిళ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రామశాంతాదేవి

పట్నంబజారు: వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు బాపట్ల జిల్లాకు చెందిన కేశనశెట్టి రామశాంతాదేవిని పార్టీ మహిళ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు కేంద్ర పార్టీ కార్యాలయం [illegible] వెల్లువడ్డాయి.

డ్రైవర్ ప్రాణం తీసిన ఆటో

మంగళగిరి: నగర పరిధిలోని జాతీయ రహదారి హ్యాపీక్లబ్ వద్ద జరిగిన ఆటో ప్రమాద ఘటనలో డ్రైవర్ ఏడుకొండలు మృతి చెందాడు. మంగళగిరి రూరల్ పోలీసుల కథనం ప్రకారం.. రోడ్డు [illegible] కొండలు డ్రైవర్‌గా

శ్రీ భావనా సాటి (శ్రీ బంగారమ్మ స్వామి దేవాలయం)
e-Procurement Tender
NIT.No.P/COE/301/2024-1, Dt: 29-02-2024
www.apeprocurement.gov.in
తేది: 13-03-2024

మంచి చేయడం మాత్రమే జగనన్నకు తెలుసు

మంత్రి విడదల రజిని

గుంటూరు ఈస్ట్: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డికి మంచి చేయడం మాత్రమే తెలుసని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. అమరావతి రోడ్డులోని అన్నదాన సమాజం నూతన భవనానికి మంత్రి విడదల రజిని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రూ. 1.5 కోట్ల నిధులతో నూతన సత్రం నిర్మించడం జరుగుతోందన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు కొండా వెంకటప్పయ్య స్థాపించిన ఈ సత్రాన్ని ఆయన స్ఫూర్తితో నడపడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. సత్రాన్ని గత పాలకులు ఆదాయ వనరుగానే చూశారని ధ్వజమెత్తారు. పేదలకు అన్నం పెట్టే అన్నదాన సత్రం సొమ్ము కాజేశారని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నదాన సత్రం ఆదాయాన్ని జాగ్రత్త చేసి ఆ నిధులకు తోడు ప్రభుత్వ సాయంతో కొత్త భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతిస్థాయిలోనూ దారుణమైన దోపిడీ చోటు చేసుకుందని చెప్పారు. జగనన్నకు మంచి చేయడం మాత్రమే తెలిస్తే, చంద్రబాబు నాయుడుకు కుట్రలు, కుతంత్రాలు, అవినీతి, అక్రమాలు మాత్రమే తెలుసని దుయ్యబట్టారు.

అభివృద్ధి దిశగా గుంటూరు

గుంటూరు నగరం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. ఏకంగా రూ. 500 కోట్లకుపైగా అభివృద్ధి పనులు ఈనాలుగేళ్ల కాలంలో ఒక్క గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోనే జరిగాయని చెప్పారు. గుంటూరు నగరంలో ఎప్పటి నుంచో నిర్మాణానికి నోచుకోని రోడ్లను తమ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తోందన్నారు. నగర ప్రజల నుంచి పూర్తిస్థాయిలో తమ ప్రభుత్వ పనితీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ మంచి చేసే ప్రభుత్వాలకు ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. అన్నదాన సత్రం ఆదర్శవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలన్నారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు, అన్నదాన సమాజం చైర్మన్ పోకల వసంత్, ఈట శ్రీనివాసరావు, కార్పొరేటర్‌లు వంగల హేమలతారెడ్డి, గోపి శ్రీనివాస్, బోడపాటి కిషోర్, వలివీరారెడ్డి, సత్రం సభ్యులు పాల్గొన్నారు. మంత్రి విడదల రజిని ఎస్సీకాలనీలో కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపన చేశారు.


శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి విడదల రజిని తదితరులు


అమరావతి రోడ్డులోని అన్నదాన సత్రం భవనంకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్

వేగంగా గీతాంజలి కేసు విచారణ

- ఆత్మహత్యాయత్నం చేసిన ప్రాంతాన్ని పరిశీలించిన డీఎస్పీ, సీఐలు
- జీఆర్పీ ఎస్‌ఐ, రైల్వే స్టేషన్ మేనేజర్ నుంచి వివరాలు సేకరణ

తెనాలిరూరల్: టీడీపీ, జనసేన సోషల్ మీడియా వేధింపులతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిన పట్టణానికి చెందిన గొల్తి గీతాంజలి కేసు దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు. రైల్వే పోలీసులు కేసును తెనాలి వన్‌టౌన్ పోలీసులకు బదిలీ చేయడంతో సివిల్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ నెల 7వ తేదీన గీతాంజలి తెనాలి రైల్వే స్టేషన్ నార్త్ క్యాబిన్ సమీపంలో ఎదురుగా వస్తున్న రైలు కింద పడి ఆత్మహత్య చేసుకునేందుకు పట్టాలపై వెళుతుండగా గమనించిన లోకో పైలట్ (సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే జన్మభూమి ఎక్స్‌ప్రెస్) ఎమర్జెన్సీ బ్రేకుతో రైలు వేగాన్ని తగ్గించాడు. రైలు ఆగే క్రమంలో ఇంజిన్ గీతాంజలిని ఢీ కొట్టడంతో ఆమె తలకు తీవ్ర గాయమైంది. అదే రైలులో ఆమెను ఎక్కించి తెనాలి రైల్వే స్టేషన్‌కు తీసుకువచ్చారు. ఈలోగా వాకీ టాకీలో డిప్యూటీ స్టేషన్ సూపరింటెండెంట్‌కు లోకో పైలట్ సమాచారం అందించారు. ఆయన ద్వారా స్టేషన్ మేనేజర్ జీఆర్పీ పోలీసులను అప్రమత్తం చేయగా, రైలులో ఉన్న గీతాంజలిని 108లో తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మెరుగైన వైద్యం కోసం గుంటూరు పంపారు. కేసు దర్యాప్తులో భాగంగా గీతాంజలి ఆత్మహత్యకు యత్నించిన ప్రాంతాన్ని తెనాలి డీఎస్పీ ఎం.రమేష్, వన్‌టౌన్, త్రీ టౌన్ సీఐలు జి. దశరథ రామారావు, ఎస్. రమేష్‌బాబు బుధవారం పరిశీలించారు. తెనాలి విజయవాడ రైల్వే లైనులోని ఘటనా స్థలానికి చేరుకుని జీఆర్పీ ఎస్‌ఐ ఎల్.సర్వస్వతి నుంచి వివరాలు సేకరించారు. గీతాంజలి గాయపడిన ప్రాంతం, ఆమెను రైలులోకి ఎక్కించిన ప్రాంతాన్ని పరిశీలించారు. అలాగే తెనాలి రైల్వే స్టేషన్‌కు వెళ్లి స్టేషన్ మేనేజర్ టి. వెంకటరమణతో మాట్లాడి గీతాంజలిని వైద్యశాలకు పంపే క్రమంలో చోటు చేసుకున్న పరిణామాల గురించి వివరాలు సేకరించారు. లోకోపైలట్ ఇచ్చిన సమాచారం, బాధితురాలిని వైద్యశాలకు పంపిన వైనాన్ని మేనేజర్ వివరించారు. కేసు దర్యాప్తును ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు. మరింత వేగవంతంగా దర్యాప్తు పూర్తి చేసి గీతాంజలి మృతికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకునే దిశగా పోలీసులు అడుగులు వేస్తున్నారు.


ఘటనాస్థలంలో ఎస్‌ఐ సరస్వతి నుంచి వివరాలు సేకరిస్తున్న డీఎస్పీ రమేష్, సీఐ దశరథరామయ్య

ఇన్‌చార్జ్ డీవైఈఓగా బలరాం నాయక్

గుంటూరు ఎడ్యుకేషన్: గుంటూరు డివిజన్ ఉప విద్యా శాఖాధికారిగా బలరాం నాయక్‌కు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగిస్తూ డీఈవో పి.శైలజ బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ప్రస్తుత డీవైఈవో పి. వెంకటేశ్వరరావు వ్యక్తిగత సెలవుపై వెళ్లడంతో టెన్త్ పబ్లిక్ పరీక్షల విధులు, పాఠశాలల పర్యవేక్షణకు సంబంధించి పెదకాకాని ఎంఈవోగా ఉన్న బలరాం నాయక్‌కు ఇన్‌చార్జ్ డీవైఈవో బాధ్యతలు అప్పగించారు.

ప్రధాని మోదీతో గుంటూరు మహిళ ముఖాముఖి


లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న కలెక్టర్ వేణుగోపాలరెడ్డి

గుంటూరు వెస్ట్: భారత ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం న్యూ ఢిల్లీ నుంచి నిర్వహించిన వీడియో సమావేశానికి స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, సామాజిక న్యాయ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు జూపూడి ప్రభాకర్, మినిస్టర్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్ డీజీఎం తపస్‌బారువా, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ గంధం చంద్రుడు, అధికారులు, లబ్ధిదారులు వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానితో గుంటూరుకు చెందిన మహిళ ఆదిపూడి ముత్తమ్మ నేరుగా మాట్లాడుతూ గత కొంతకాలం నుంచి తన భర్త దూరంగా ఉండటంతో ఇద్దరు పిల్లల పోషణ కోసం కూలి పనులు చేసుకుని జీవించేదానినన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో స్వచ్ఛత ఉద్యమి యోజన పథకం ద్వారా తాను రూ. 17 లక్షల విలువైన సెప్టిక్ ట్యాంకర్ తీసుకున్నానన్నారు. దీంట్లో రూ. 6.70 లక్షలు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీగా అందజేసిందని, రూ. 10.25 లక్షలు బ్యాంక్ ఆఫ్ బరోడా తక్కువ రుణానికి ఇచ్చిందని చెప్పారు. నాలాంటి వారు అనేక మంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల కారణంగా గౌరవంగా జీవిస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, అధికారులు 218 డ్వాక్రా సంఘాలకు మంజూరు అయిన రూ. 1.33 కోట్లు నమూనా చెక్కును లబ్దిదారులకు అందజేశారు.

16న జాతీయ మెగా లోక్ అదాలత్

జిల్లా ఎస్పీ తుషార్ డూడీ



నగరంపాలెం: జాతీయ మెగా లోక్ అదాలత్ ఈ నెల 16న జరగనున్న దృష్ట్యా కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కోర్టులలో జరిగే లోక్ అదాలత్‌పై కక్షిదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఇరు పక్షాలకు కౌన్సెలింగ్ నిర్వహించి, వీలైనంత త్వరగా ఎక్కువ కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు లోక్ అదాలత్‌ను నిర్వహించనున్నారని తెలిపారు. లోక్ అదాలత్‌లో రాజీపడే క్రిమినల్, సివిల్, రోడ్డు ప్రమాదాలు, కుటుంబ వివాదాలకు సంబంధించి కేసుల్లో ఇరుపక్షాల సమ్మతితో పరిష్కరించాలని అన్నారు. ఎక్సైజ్ కేసులతోపాటు ఇతరత్రా కేసులను కూడా వీలైనంత త్వరగా ఎక్కువ పరిష్కరించాలని తెలిపారు. పెండింగ్ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకునేందుకు కక్షిదారులు ముందుకు రావాలన్నారు. కేసులను రాజీ పద్ధతిలో పరిష్కరించుకున్నట్లయితే కోర్టుల చుట్టూ తిరిగే అవకాశం ఉండదని చెప్పారు.

మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడిగా గోదా జాన్‌పాల్

నెహ్రూనగర్: మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ గోదా జాన్‌పాల్ నియమితులయ్యారు. బుధవారం అంబేడ్కర్ భవన్‌లో రాష్ట్ర కార్యవర్గ ఎన్నిక సంఘ జాతీయ అధ్యక్షులు గోళ్ల అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. సంఘ రాష్ట్ర కార్యదర్శిగా రాయలసీమకు చెందిన లక్ష్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ అన్ని జిల్లాలో నూతన కమిటీలు ఏర్పాటు చేసి సంఘ బలోపేతం కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పిల్లిమేరి, శీలం రోజన్‌బాబు, సొంగా వెంకట రమణ, విజయ్, వేణు, శాంతరాజు, రాజశేఖర్, బాల తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీల నియామకాలు

పట్నంబజారు: వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గుంటూరు జిల్లా సాంస్కృతిక విభాగం కమిటీని నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈమేరకు బుధవారం కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడిగా చెరుకూరి సాంబశివరావు, ఉపాధ్యక్షులుగా వల్లూరి వెంకాయమ్మ, ముంతిమడుగు సత్యనారాయణశెట్టి, ప్రధాన కార్యదర్శులుగా ధూళిపాళ్ల శ్రీహరిరావు, కె.సాంబిరెడ్డి, వడ్డమాను బ్రహ్మయ్య, గోగుల వెంకటకృష్ణారెడ్డి, గంపల శివనాగేశ్వరరావు, ఐనంపూడి వెంకటేశ్వర్లు, జవ్వాది నాగేశ్వరరావు, కార్యదర్శులుగా జనరామయ్య, బిల్లా అంకమ్మరావు, ఆకుల కొండలరావు, తాళ్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి, కాపు రమేష్, చింతలపూడి మహబూబ్ బాషా, కొల్లూరు శివప్రసాదరావు, అన్నమనేని తిరుమలరావు, ఆరాధ్యుల సత్యనారాయణ ప్రసాద్, అద్దేపల్లి లక్ష్మణశాస్త్రి, షేక్ సుభాని, షేక్ వసీమ్, ఆళ్ల ఉమామహేశ్వరి, నూతక్కి కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా ఎర్రాకుల బుల్లయ్య, పాటిబండ్ల దేవదాసు, సొపాటి శ్రీధర్, ఎస్.ఈశ్వరయ్య, కె.యోహాన్, గుంజి శ్రీను, కె.మోహనావలి, క్రోసూరి ప్రదీప్, కిట్టు వెంకటేశ్వరరావు, జి.అమృతవల్లి, బేరా మణికుమార్, అబ్దుల్ అహ్మద్, పెద్దింటి యోహాన్, పండు ఏసుకుమార్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

జిల్లా ఐటీ విభాగం

వైఎస్సార్‌సీపీ జిల్లా ఐటీ విభాగం అధ్యక్షులుగా మాదాసు కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శులుగా దాసరి శ్రీక్రాంత్ యాదవ్, వి.బాలచంద్రుడు, మన్నవ శ్యామ్‌సేహన్, చిట్టా దినేష్‌రెడ్డి, గడ్డం శివశంకర్, ఎ.అవినాష్, కోగంటి సుధాకర్‌లను నియమించారు. అదేవిధంగా కార్యదర్శులుగా షేక్ అబ్దుల్‌సలాం, ఘంటసాల ప్రభాకర్, కారుమూరి రాజేంద్ర, ఆకుల రామ్మోహన్, కొలకలూరి సాగర్, కె.రఫీ, తాడిబోయిన విజయకుమార్, ఆర్.ప్రేమ్‌కుమార్, మబ్బు సుధాకర్, నేలపాటి సురేష్, షేక్ ఫిరోజ్, రమేష్, వీర్ల రవి, ఎస్.గోపి, సహాయ కార్యదర్శులుగా గడ్డం రవికుమార్, ఎస్.శ్రీనివాసరెడ్డి, ఎస్.భార్గవ్, షేక్ ఇమ్రాన్, కె.శ్రీక్రాంత్‌రెడ్డి, జ్యోతుల సుధీర్‌బాబు, పసుపులేటి ఆనంద్, జె.విజయ్‌కుమార్, వణుకూరి సుబ్బారెడ్డి, సయ్యద్ మెహబూబ్ జాని, కె.శ్రీనివాస్, ఎస్.రవిబాబు, చావల థామస్‌కుమార్, కుంచాల కిషోర్‌లను నియమించారు.

మహిళ విభాగం..

వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలిగా బూరెల నాంచారమ్మ, ఉపాధ్యక్షులుగా వడ్లమూడి జయశ్రీ, ఎనుమల అరుణ, ప్రధాన కార్యదర్శులుగా ఎం.అనీలాకుమారి, ఎండ్రెడ్డి హేమలతారెడ్డి, ఘంటా మరియమ్మ, ఎస్.సునీత, షేక్ జాకీరా, పొన్నగంటి ప్రసన్న లక్ష్మి, దార్ల శిరీష, కార్యదర్శులుగా జొన్నలగడ్డ రత్నకుమారి, బత్తులకుమారి, పి.వెంకటేశ్వరమ్మ, షేక్ ఫర్విన్, షేక్ నూర్జహాన్, ఎ.వి.జ్యోతి, వి.దుర్గా భవానీ, మల్లవరపు సుధారాణి, బొక్కా ప్రసన్నకుమారి, పోతిరెడ్డి హేమలత, చిలకా సుమతి, మల్లెల సత్యవతి, షేక్ నసీమా బేగం, బాపట్ల వెంకటరమణ, మన్నెం లక్ష్మీ, సహాయ కార్యదర్శులుగా దారా రజిని, కొప్పుల శిరీష, కందుల భార్గవి, షేక్‌మస్తానీ, సుజాత, వేముల లక్ష్మీరోజా, పాపూరి ప్రసన్నకుమారి, గుర్రం హేమలత, చిలుమూరి ఝాన్సి, పాలకీటి లక్ష్మి, షేక్ షకీలాబేగం, సయ్యద్ నజ్మా, కారసాల భవానీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

మైనార్టీ విభాగం..

వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడిగా సయ్యద్ అబీబుల్లా, ప్రధాన కార్యదర్శులుగా షేక్ హుస్సేన్ ప్రహట్, షేక్ ముహేబ్ (టోపీబాబు), షేక్ చాంద్‌బాషా, షేక్ అబ్దుల్ రహమాన్, కార్యదర్శులుగా ఎం.డి.ఇక్బాల్ అహ్మద్, షేక్ జమీర్ అహ్మద్, షేక్‌గౌస్, షేక్ గౌస్‌బాషా, షేక్ సాధికా, షేక్ షరీఫ్, షేక్ షరీఫ్, షేక్ జానీబాషా, సహాయ కార్యదర్శులుగా ఎం.డి.బాజీ, షేక్ మాలిక్‌బాబు, షేక్ అసాదుల్లా, పి.మైమూన్, షేక్ ఖాజా, షేక్ బాదుల్లా, షేక్ మొహిద్దీన్, షేక్ సుభాని, షేక్‌నాగూర్‌షరీఫ్, షేక్ మెహబూబ్ హుస్సేన్, తదితరులను నియమించారు.

పంచాయతీరాజ్ విభాగం

వైఎస్సార్ సీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడిగా మాదా రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా చెవూరి రామోహన్‌రెడ్డి, చిలక రాజ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శులుగా ఎం.శ్రీనివాసరావు, షేక్ సహీలానర్గిస్, కూచిపూడి సురేష్, ఉండవల్లి నరసింహారావు, గఫూర్, తుమ్మల సుబ్బారావు, కార్యదర్శులుగా అడపాల నాగేశ్వరరావు, పలుకూరి శామ్యూల్, కె.వెంకటరెడ్డి, షేక్ మహబూబ్ సుభాని, మంద్రు రాజు, కొండెపోగు వెంకట్రావు, షేక్ మస్తాన్, పెరుమాళ్ల అరుణకుమార్, కె.భద్రవతి, రేకుల శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులుగా షేక్ సలీం, జి.సుధాకర్, పఠాన్ సుభాని, పరిమితి సత్యం, బాపతు వెంకటేశ్వరరెడ్డి, ముజాఫర్ షేక్ లతీఫ్‌ఆలీ, తాడిశెట్టి యతిరాజులు, పోతురాజు గోపి, మొర్ల శ్రీనులను నియమించారు.

రైతు విభాగం

వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడిగా వి.ఓంప్రకాష్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా జెట్టి నాగేశ్వరరావు, షేక్ ఇస్మాయిల్, ప్రధాన కార్యదర్శులుగా ఆరె నాగేశ్వరరావు, మండె యోబు, నంబూరి రఘునందనరావు, జొన్న శివారెడ్డి, బి.రుక్మాంగారెడ్డి, కార్యదర్శులుగా అల్లాడి వెంకటేశ్వర్లు, ఎస్.నాగేశ్వరరావు, అద్దంకి కోటేశ్వరరావు, ఎన్.కుటుంబారెడ్డి, ఎల్.పిచ్చిరెడ్డి, టి.సామ్య, తాళ్ల వీరారెడ్డి, కుంచాల రామారావు, దానబోయిన బాబు, మోదుల బ్రహ్మరెడ్డి, సహాయ కార్యదర్శులుగా వరికల్లు శ్రీనివాసరావు, సింగారెడ్డి రాజశేఖరరెడ్డి, పెడ వెంకటరత్నం, షేక్ అహ్మద్, సి.హెచ్.భాస్కరరావు, అన్నవరపు విజయబాబు, ఎ.రాఘవరావు, జి.జోసఫ్‌రెడ్డి, కుర్రా పరమేశ్వరదాసు, తాడిబోయిన సుబ్బారావులను నియమించారు.

ఎస్టీ విభాగం కమిటీ..

వైఎస్సార్‌సీపీ ఎస్టీ విభాగం జిల్లా అధ్యక్షుడిగా మేడా వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ధరావత్ సాంబశివనాయక్, కొమరగిరి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శులుగా కట్టా బుల్లయ్య, బాణావత్ వెంకట సాంబశివరావు, పగడాల భాస్కర్, కె.సంజీవ్ బాబు, మేడా రాకోటి, పాలపర్తి రామారావు, దేవరకండ గోపి, కార్యదర్శులుగా ఈశ్వర్ నాయక్, దేవరకొండ శంకరరావు, రవికాంత్‌నాయక్, మనుపాటి సుధీర్, కట్టా వెంకటేశ్వర్లు, కొండారెడ్డి శ్రీనివాస్, కె.ఆదిలక్ష్మి, దేవరశెట్టి లక్ష్మణరావు, బాణావత్ స్వామినాయక్, మేడా నాగరాజు, కుంభా తిరుపతయ్య, తోకల కిరణ్, కె.సెవియానాయక్, పాలపర్తి హరిబాబు, సహాయ కార్యదర్శులుగా కట్టా భారతి, కె.నాగరాజు, మేడా రామయ్య, జగన్నాథం ఇందిర, గరికరవి, కేతావత్ శివుడు నాయక్, డి.వెంకటేష్‌నాయక్, కేతావత్ రవీంద్రనాయక్, పాములపాటి హరిబాబు, నాగేశ్వరరావు, తుంబా వెంకట్రావు, తుపాకుల శ్రీనివాసరావు, కె.దుర్గాప్రసాద్, దాసరి రాంబాబు నియమితులయ్యారు.

విద్యార్థి విభాగం ...

వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడిగా చిన్నాబత్తుని వినోద్‌కుమార్, ఉపాధ్యక్షులుగా సంపతినాగరాజు, బడే జగదీష్, ప్రధాన కార్యదర్శులుగా మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, విజయ్, దానబోయిన వెంకటేశ్వరరావు, కనపర్తి కిషోర్, రామిశెట్టి విశాల్ సింహనాయుడు, షేక్ మస్తాన్, ఎం.రామకృష్ణ, షేక్ జానీ, కార్యదర్శులుగా పోకూరి విజయ్, విన్నకోట జ్యోతిస్వరూప, ఇ.హరీష్, షేక్ ఉస్మాన్, ఎస్.ప్రేమ్‌కుమార్, కూరగంటి రాజేష్, గుడిశ నాగసాయిప్రకాష్, షేక్ సాజిత్, పగడాల కోటి, ఎ.కెనడి, కె.రాజేష్, పి.అజయ్, నెల్లి ప్రజ్వల్ ప్రకాష్‌నాయుడు, షేక్ మాలిక్, సహాయ కార్యదర్శులుగా భట్టిప్రోలు నాని, ముక్కాముల భానుచంద్ర, సయ్యద్ అక్రమ్, పూనూరి రామ్‌ప్రకాష్, ఎస్.కార్తీక్, షేక్ మొహమ్మద్ అమీర్, తొట్టెంపూడి వికాస్, ఎస్.తిరుమలనాగసాయికుమార్, సయ్యద్ కరీం, డి.కిరణ్, వి.సన్ని, సయ్యద్ మాబుసుభాని, కూరాకుల మాధవులను నియమించారు.

వికలాంగుల విభాగం ..

వైఎస్సార్‌సీపీ వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడిగా షేక్ అల్లాబాషా, ఉపాధ్యక్షుడిగా బక్క అగస్టీన్, లింగారావు, ప్రధాన కార్యదర్శులుగా నూర్‌బాషా అజయ్, వేముని వందనం, గండికోట వెంకటలక్ష్మి, వేముల యాకోబు, ఆర్.శంకర్, కగ్గా వెంకటేశ్వరరావు, వి.శేషారత్నం, కార్యదర్శులుగా కాట్రగడ్డ విజయ్‌కుమార్, కొల్లూరి నవీన్, కనపాల రమేష్, ఉన్నం సందీప్, వి.అమ్ములు, తాడిబోయిన వెంకటేశ్వర్లు, దాసరి ప్రకాష్, టి.జయప్రకాష్, వెన్నపూస శ్రీకాంత్ భరత్‌రెడ్డి, రాగిడి మహేష్ బాబు, అరిగ నాగలక్ష్మి, దోర్నాల నాగసింహారెడ్డి, గుడిపాటి బాలబ్రహ్మ, ఎం.రాములమ్మ, సహాయ కార్యదర్శులుగా టి.రమేష్, జి.ప్రియాంక, గుడిమెట్ల ప్రేమ్‌కుమార్, తాళ్లూరి రామలక్ష్మి, ఎ.సాంబశివరావు, పఠాన్ మున్నిస్‌లతీఫన్, చెన్నబోయిన అజయ్‌కుమార్, షేక్ ఆరీఫుల్లా, గరికపాటి రాంబాబు, తాళ్లూరి భూషణం, బక్కి నరసింహారావు, మేరుగ ఎస్తేరురాణి, షేక్ వెంకవలి, జి.బెనర్జిలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

యువజన విభాగం ...

వైఎస్సార్‌సీపీ యువజన విభాగం గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా కల్లం హరికృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా సంగినేడి గోపినాయుడు, జి.బాలభాస్కర్, ప్రధాన కార్యదర్శులుగా భూపతి కిషోర్, సిరిబోయిన అవినాష్, రాయపూడి రంగారావు, కామేపల్లి లక్ష్మయ్య, వంగ సీతారామిరెడ్డి, గోళ్ల వేణు, కంజుల జయశంకర్‌రెడ్డి, కార్యదర్శులుగా పి.సుధీర్, ఆర్ల వంశీ, షేక్ మస్తాన్‌వలి, దూపాటి అనిల్, షేక్ తబ్రస్‌బాషా, గోళ్లపూడి మహేష్, ఉడుముల పిచ్చిరెడ్డి, సయ్యద్ షాజహాన్, వేముల మహేష్, పప్పుల వినోద్, సొంగ కిషోర్, షేక్ నాగూర్‌షరీఫ్, తోట సాంబయ్య, పఠాన్ మస్తాన్‌ఖాన్, కేశవరపు దానియేలు, సహాయ కార్యదర్శులుగా షేక్ గౌస్ మొహిద్దీన్, ఎస్.ప్రశాంత్, చిరంజీవిరెడ్డి, షేక్ అహ్మద్, షేక్‌బాజీ, ఎం.జలంధర్, కాలిశెట్టి వెంకటేశ్వరరావు, జొన్నల ప్రతాప్‌రెడ్డి, ఎం.వేణుగోపాలరావు, బుర్రి వీరయ్యలను నియమించారు.

సేవాదళ్ విభాగం...

వైఎస్సార్‌సీపీ సేవాదళ్ విభాగం జిల్లా అధ్యక్షుడిగా ఉద్దగిరి మురళి, ఉపాధ్యక్షులుగా బుల్లా మోజెస్ జీవకుమార్, కుర్రా శ్రీను, ప్రధాన కార్యదర్శులుగా పరిమితి సత్యం, వేజెండ్ల శ్రీకాంత్, జి.ప్రతాప్‌రెడ్డి, ఆరుద్యుల సాంబశివరావు, షేక్‌ఖాజా, సి.హెచ్.శ్రీనివాసమధు, రెడ్డి కోటేశ్వరరావు, కార్యదర్శులుగా వేమూరి కిషోర్‌బాబు, కాకిమనోజ్, మట్టుపల్లి పోతురాజు, వేముల మూర్తిరాజు, కర్రి రవిపాల్, రేపూడి రంజన్ బాబు, తంగెళ్ల నాగేశ్వరరావు, వల్లూరు సుధాకర్, ఎం.ఉషారాణి, పి.అంజిలికుమారి, జె.నాగరాజు, రంగిశెట్టి నరసింహారావు, మల్లెల సత్యవతి, ఎస్.సాంబశివరావు, సహాయ కార్యదర్శులుగా కనపర్తి ప్రకాష్, పాదిలి శ్రీను, కనిగుంట్ల శ్యామలారాజు, ఆరేటి మధుసూధనరావు, కంతేటి బ్రహ్మనాయుడు, మిరియాల శివరామకృష్ణ, ఎనుమల బాలస్వామి, షేక్ నాగరాజు, కొండా హరిబాబు, కుంట నాగశ్యనరావు, పి.అరవిద్, నంబూరి హరీష్; బర్మ అర్జున్‌రావు, కుమర మురళీలను నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.

వైఎస్సార్ టీయూసీ విభాగం...

వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ విభాగం జిల్లా అధ్యక్షుడిగా ఆవుల సుందరరెడ్డి, ఉపాధ్యక్షుడిగా అత్తోట అమృతరాజ్, ప్రధాన కార్యదర్శులుగా జి.రూబెన్, సయ్యద్ సుభాని, అంబటి పూర్ణచంద్రశేఖరరావు, షేక్ షహసుద్దీన్, బొడ్డుపల్లి యజ్ఞనారాయణ, షేక్ మాబు, మొగల్ షౌకత్ అలీబేగ్, కార్యదర్శులుగా కట్టా వెంకటేశ్వరరావు, కన్నెగంటి రామకృష్ణ, గోపిదేశి శ్రీనివాసరావు, దాచేపల్లి నరేంద్రకుమార్, ఉన్నవ ప్రవీణ్, కసుకుర్తి దానియేలు, షేక్ అదాం, తలకాయల మస్తాన్, గుర్రం మధుబాబు, టి.చెన్నయ్య, యరమాల శ్రీనివాసరెడ్డి, తాళ్ల పల్లి మధుబాబు, బుల్లా రాజారావు, వి.అజయ్‌కుమార్, సహాయ కార్యదర్శులుగా పలగాని రమేష్, సయ్యద్ గౌస్, యనుముల రాంబాబు, నూర్‌బాషా మాబు, రెడ్డి శ్రీనివాసరావు, యేమినేని మాధవరావు, దొడ్డ గంగాధర్, మేరిగ తిరుపతిరావు, నల్లమోతు విజయసాగర్, బక్కా మనోజ్, వి.నరసింహారెడ్డి, వలపర్ల ప్రేమ్‌సుధీర్‌బాబు, శిఖా రాజకుమార్, బి.రాంబాబులను నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■10th, ఇంటర్(ఒకేసం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర॥శ్రీవెంకటేశ్వర ఇనిస్టిట్యూట్, 2/11 బ్రాడీపేట,Gnt ✆8008145899

ADMISSIONS
■ Distance Education M.B.A, M.C.A, M.Sc, MA, M.Lisc, B.Lisc, BBA, B.Sc, B.Com, BA online Classes or Pass Guaranteed, Last Date: March30 ✆ 9642656449/ 9703116054

COACHING
■ షార్ట్‌టర్మ్ కోచింగ్ ఫర్ AP EAPCET-2024. అత్యుత్తమ ఫాకల్టీచే విద్యాబోధన. హాస్టల్ వసతి కలదు. శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్ పేట, గుంటూరు. 7396755801, 7386551911

REAL ESTATE
COMMERCIAL SALE
■ గుంటూరు 80ft మెయిన్ రోడ్ ఫేసింగ్‌లో 3BHK 60లక్షలు (21000 అద్దె), 2BHK 41లక్ష లు.(14500 అద్దె) 15సం॥ రెంటల్ అగ్రిమెంట్‌తో ప్రతి నెల మీ అకౌంట్లో మహాత్మా గాంధీ ఇన్నర్ రింగ్‌రోడ్ 3rd ఫేస్‌లో JLE సినిమాస్ దగ్గరలో ప్రాజెక్ట్ మేనేజర్: 9441682984

SERVICES
BUSINESS OFFER
■ అన్నీ తెలిసి ఖాళీగా ఉన్నారా Idea మీది పెట్టుబడి మాది అన్నీ కొత్త రంగాలకు, పాత రంగాలకు పెట్టుబడి పెట్టబడును. నల్లపాడు, గుంటూరు. సంప్ర॥ 7032026999
■ Earn Extra Income. Part time / Full time. రిస్క్ లేకుండా P/T, F/T బిజినెస్ చేయలనుకుంటున్నారా సంప్ర॥ ✆8688194620

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 88024 89999

WANTED
■ నెహ్రూనగర్ నందు గల మా సంస్థ శ్రీ బాలాజీ హోం నీడ్స్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన టెలికాలర్స్ కావలెను. అర్హత: 7+, శాలరీ 8000+ ఇన్సెంటివ్. 8179243779
■ గుంటూరులో నూతనంగా ప్రారంభమైన అజ్మీర్ జమిందార్ దాబా నందు పనిచేయుటకు సర్వీస్, క్లీనింగ్ & క్యాషియర్(F) కావలెను మంచిజీతం ✆9848746069, 7799225507
■ బోయపాలెం, వంకాయలపాడులోని ప్రముఖ పోల్స్ ఫ్యాక్టరీ నందు పనిచేయుటకు అనుభవం గల అకౌంటెంట్, సూపర్ వైజర్లు కావలెను. ఆకర్షణీయమైన జీతం ✆8888835806
■ భారతపేట గుంటూరు రోజు 3 లేదా 6గంటలు క్రైస్తవ విజ్ఞాపన ప్రార్థన చేయగల స్త్రీ/పు కావలెను. నెలకి 8000 కానుక ఇవ్వబడును. క్రైస్తవ పెళ్ళి సంబంధముల కొరకు. 7989721270
■ 10th, ఇంటర్, డిగ్రీ చదివిన నిరుద్యోగ యువతి యువకులకు. రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, కం॥ఆపరేటర్స్, సూ॥వైజర్స్, అకౌంటెంట్స్, ఆఫీస్ క్లీనర్స్, బాయ్స్. జీ॥10-25వేలు. 7993976590
■ 10th- ఇంటర్, డిగ్రీ, B.Tech చదివి ఖాళీగా ఉంటున్నవారికి ఆఫీసులు, షోరూమ్‌లు, షాపింగ్ మాల్స్, Ltd కంపెనీల్లో మా సంస్థ ద్వారా ప్లేస్‌మెంట్స్ కలవు. ఓన్లీ ఆఫీస్‌వర్క్ 9963255441
■ తెనాలిలోని ప్రముఖ ట్రాన్స్‌ఫార్మర్స్ కం॥లో అకౌంట్స్, టాలీ అనుభవంగల అకౌంటెంట్(M/F) & M.S ఆఫీస్, Excel టైపింగ్ అనుభవం గల సిస్టమ్ ఆపరేటర్(Male) కావలెను. 9490157852, 7815829857
■ సిటీ జంబో జిరాక్స్, 8/1, అరండల్‌పేట గుంటూరు నందు కంప్యూటర్ ఆపరేటర్స్(M/F) & యువతీ యువకులు కావలెను. గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్ర॥ 9441065559
■ అనుభవం కలిగిన సేల్స్‌మెన్స్(పురుషులు) కావలెను. మమత మెడికల్స్, Govt. హాస్పిటల్ వద్ద, గుంటూరు ✆98494 78518, 9885182923, 0863-2224688

■ ప్రముఖ కంపెనీలో వర్క్ ఫ్రమ్ హోం స్త్రీ/పు కావలెను. జీతం : 15-25 వేలు. మీ పేరు, అడ్రస్ కాల్ / వాట్సప్ చేయగలరు. సంప్ర. 95027 12418, 90906 12463.
■ VIPల ఇళ్ళ వద్దనే ఉండి పెద్దవారిని, వృద్ధులను చూసుకొనుటకు నర్సులు, కేర్ టేకర్స్ (M/F) ✆ 91606 35559, 98850 25559
■ Mandi Arabic Restaurant Brodipet, 3/1 Work Timing Morning 8am to 12only Morning section. Ph: 9856595959, 9949977687

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4లైన్లు) ప్రతి అదనపు లైను రూ.100 మాత్రమే
గుంటూరు 7075167541 7075167663
గమనిక